




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




## సాంస్కృతిక,కళా రంగాన్ని భావితరాలకు

# అందించాలి

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు కళాకారులను ఆదుకోవాలి

గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళామండలి అభివృద్ధికి కృషి చేస్తున్నా

కరోనా కష్టకాలంలో కళాకారులను అన్ని విధాలుగా ఆదుకున్నా

ప్రభుత్వం కళాకారులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 07,తరంగాలు :** సాంస్కృతిక కళా రంగాన్ని భావితరాలకు అందించేందుకు కళాకారులను ప్రోత్సహించాలని తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు ఈగ మల్లేశం అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో హన్మకొండ నగరంలోని కాళోజీ కళా క్షేత్రం ఆడిటోరియంలో జరిగిన కాకతీయ కళా వైభవం నవరస కళా పురస్కార



అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవాల కార్యక్రమానికి తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు

2

## ఉపాధ్యాయ వృత్తి

# మహోన్నతమైనది

విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉంది

ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమంలో పాల్గొన్న

వరంగల్ ఎంపీ. డాక్టర్ కడియం కావ్య



**హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 07,తరంగాలు** :ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనదని వరంగల్ ఎంపీ. డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రాఘవేంద్ర కన్వెన్షన్ లో తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రైవేట్ టీచర్స్ ఫెలిసిటేషన్ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం టీచర్ లతో కలిసి ఎంపీ బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా

2

## కాంగ్రెస్ వి 6 గ్యారెంటీలు

# 66 మోసాలు



3

## రాష్ట్రం ఒక దుర్మార్గుడి చేతిలో పడి

# నాశనం అవుతుంది

రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుంది..

కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు!

కాంగ్రెస్ ప్రభుత్వం 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు

ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో అసమ్మతితో ఉన్నారు

కెసిఆర్ హయంలో రాజుగా బ్రతికిన రైతులు

కాంగ్రెస్ పాలనలో పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చింది

సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయి

స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతుంది

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 7, తరంగాలు :** తెలంగాణ రాష్ట్రం ఒక దుర్మార్గుడి చేతిలో పడి నాశనం అవుతుందని,రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.వర్ధన్నపేట నియోజకవర్గం,వర్ధన్నపేట మండల ఇల్లంద ఎంపీటీసీ 1,2 విస్తృత స్థాయి సమావేశం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఇల్లంద %వీూజ 1,2వారిగా సన్నాహక సమావేశం

2

# సాంస్కృతిక,కళా రంగాన్ని భావితరాలకు అందించాలి

(మొదటి తరువాయి)



ఈగ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు కళాకారులను ఆదుకోవాలని వారు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో 43 కులాల సంచార జాతుల వారు తమ తమ కళా వృత్తుల మీద ఆధారపడి ఉన్నటువంటి కుటుంబాలను గత ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం



కల్పిస్తామన్న హామీని నెరవేర్చలేదు అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం వారికి పెన్షన్ సౌకర్యం కల్పించి, మరియు కనీసం సొంత ఇల్లు లేని కళాకారులను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తాను గత 25 సంవత్సరాలుగా ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కళాకారులను ప్రోత్సహిస్తూ కళామండలి అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో కళాకారులను అన్ని విధాల ఆదుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గాయత్రి పీఠాధిపతులు శ్రీకాతేంద్ర శర్మ మరియు శ్రీ శాంతి కృష్ణ సేవా సమితి నిర్వాహకులుఈగ మల్లేశం ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి వివిధ రంగాలకు చెందిన కళాకారులు , కళాకోవిధులు, కళాభిమానులు పలువురు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైనది




(మొదటి తరువాయి)

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ విద్యార్థులను అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రైవేట్ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమానికి రాజీ పడకుండా పని చేస్తానన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తమ వ్యక్తిగత విజయానికి కాకుండా విద్యార్థుల, సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ప్రైవేట్ టీచర్లు ఏకమై



సంస్థగా తమ హక్కుల కోసం పోరాడాలన్నారు.ఈ కార్యక్రమంలో కడియం రామచంద్రయ్య, ఐ ఎన్ టి యు సి కూర వెంకట్, టి జి ఎస్ పి టి యు ఫౌండర్ ముజీబ్ ఖాన్, ప్రెసిడెంట్ ఫర్జానా తాసీమ్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో రాక్షస పాలన

# కొనసాగుతుంది



(మొదటి తరువాయి) మండల పార్టీ అధ్యక్షులు తూల్ల.కుమారస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై మాట్లాడుత కష్ట కాలంలో మనవెంబడి ఉన్నవారే మన వారు అని అన్నారు.గతంలో నేను ఈ ప్రాంతానికి ఎంత మేలు చేసానో మి అందరికి తెలుసు అని,ఈ సమయంలో అధికార పార్టీ నుండి మన పార్టీలో చేరుతున్నారంటేనె అర్థం చేసుకోవాలి ఈ ప్రభుత్వ పనితనం ఎలా ఉందని అన్నారు.యూరియా కొరత వచ్చింది అంటే ఈ అసమర్ధ ప్రభుత్వ పాలన వల్లనే అన్నారు.కెసిఆర్ హయంలో రాజు గా బ్రతికిన రైతులు కాంగ్రెస్ పాలనలో పస్థులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఈ మండలంలో ప్రతి ఒక్క కార్యకర్తని కలుపుకొని పోయి పని చేయాలన్నారు.పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు.ఎప్పుడు ఎన్నికల వచ్చినా కేసీఆర్ రే ముఖ్యమంత్రి అని ధీమా వ్యక్తం చేశారు.గడపగడపకు మన కార్యకర్త తిరిగి ఈ బోగస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు.తొందర్లోనే కమిటీలు వేసి ప్రతి కార్యకర్తకి శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందిరమ్మ ఇండ్లని ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకం ఇది ఒక మోసపూరితమైనటువంటి పథకం.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ 420 హామీల వల్ల ప్రజలు మోసపోయారు.తెలంగాణ లో ఒక పెద్ద బ్లాక్మెయిలర్ చేతిలో ప్రభుత్వం నడవటం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం "రైతు భరోసా" నిధులు విడుదల చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోసలు పడుతున్నారు.రాష్ట్రంలో మొత్తం రాక్షస పాలన కొనసాగుతుందని, సరైన పాలన లేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.పార్టీ క్యాడర్ , యూత్ సోషల్ మీడియా నాయకులు ఈ ఎన్నికల్లో కష్టపడి పని చేసి మన సత్తాచాటాలన్నారు.ప్రజలు , నిరుద్యోగ విద్యార్థులు, ఎన్నికల కోసం వేచి చూస్తున్నారు. ప్రజలు రేవంత్ రెడ్డి పాలనలో చాలా అసమ్మతితో ఉన్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 90శాతం బీఆర్ఎస్ పార్టీ గెలుపొందుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి ఎల్లస్వామి, గుజ్జ గోపాలరావు,మాజీ సర్పంచ్ సుంకరి సాంబయ్య,మాజీ ఎంపీటీసీ గొడిశాల శ్రీనివాస్, ఎరుకొండ వేణుగోపాలరావు, బొచ్చు జ్యోతి యాదగిరి, పెద్దగోని కవిరాజు,వర్ధన్నపేట మండలంలోని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, తాజా, మాజీ ముఖ్య నాయకులు, ఎంపీటీసీ ఇంచార్జీలు,మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీలలో యూత్, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిష్టాత్మక కాళోజీ నారాయణ రావు సాహితీ పురస్కారానికి

# నెల్లుట్ల రమాదేవి ఎంపిక



**వరంగల్ ప్రతినిధి, సెప్టెంబర్ 07,తరంగాలు** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కాళోజీ నారాయణ రావు సాహితీ పురస్కారం కోసం స్టేషన్ ఘనపూర్ శివునిపల్లికి చెందిన నెల్లుట్ల రమాదేవి ని ఎంపిక చేయడం చాలా సంతోషకరమైన విషయం అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ.. తెలంగాణ సాహితీ రంగానికి నెల్లుట్ల రమాదేవి చేస్తున్న సేవలు అనిర్వచనీయమైనవి అని అన్నారు. సాహిత్యం ద్వారా సామాజిక మార్పుకు మేలుపడుతున్న రమాదేవి సృజనాత్మక రచనలు ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయన్నారు. ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని రమాదేవి పొందడం ద్వారా సాహిత్యరంగం మరింత ప్రోత్సాహితమవుతుందని ఈ సందర్భంగా నెల్లుట్ల రమాదేవి కి ఎంపీ డా. కడియం కావ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన

# మాజీ మంత్రి ఎర్రబెల్లి





**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 7, తరంగాలు** : వర్ధన పేట మండలం,ఇల్లంద గ్రామంలోని 2వ వార్డులో ఇటీవల కురిసిన వర్షాలకు తాంద్ర పద్మ భర్త కొమురయ్య ఇల్లు వర్షానికి నాని కూలిది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆకుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఎల్లవేళలా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎర్రబెల్లిదయాకర్ రావు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల. కుమార స్వామి,గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి. ఏళ్ల స్వామి,మాజీ జెడ్పిటిసి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ గొడిశాల. శ్రీనివాస్, పెంచాల. కుమారస్వామి,ఏరుకొండ. వేణుగోపాల్‌రావు,బొచ్చు. జ్యోతియాద గిరి,పెద్దగోని. కవిరాజు,దుప్పెల్లి. బాబు,మల్లెపాక. రాజు,సత్తుపల్లి. ఎల్లయ్య,తాంద్ర. ప్రభాకర్,బోడ్డుపెల్లి. శ్రీకాంత్,పార్టీ శ్రేణుల్లో మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

### ఆర్యవైశ్య జిల్లా మహాస ఆధ్వర్యంలో

# గురుపూజోత్సవం



**జఫర్గడ్ ప్రతినిధి, సెప్టెంబర్ 7,(తరంగాలు):** ఆర్యవైశ్య జఫర్గడ్ మహాసభ జనగామ జిల్లా ఆధ్వర్యంలో ప్రతిభకు పట్టం పేరిట గురుపూజోత్సవ కార్యక్రమాన్ని?నిర్వహించారు. ఆదివారం జనగామలో జరిగిన ఈ కార్యక్రమంలో 60మందిఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగాజఫర్గడ్ మండలం నుండి అంచూరి సురేష్ ,బెలిదె స్వాతి, బజ్జూరి సుకృతసత్కారం పొందడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుచూ ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలని పేర్కొన్నారు. ఈకార్యక్రమం అనంతరం జఫర్గడ్ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు సైతం మండలానికి చెందిన ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్యులు అంచూరి యుగంధర్ ,దాంశెట్టి సోమన్న, ఇమ్మడి అశోక్ ,గందె సోమన్న,బోనగిరి శ్రవణ్ కుమార్ ,బజ్జూరి సంతోష్ , బోనగిరి నాగరాజు, బెలిదె హరిశంకర్ , బజ్జూరి చలమయ్య,శ్రీను,సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ వి 6 గ్యారెంటీలు

# 66 మోసాలు

**ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి**
**బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారు**
**స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధిస్తుంది**
**రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్**



**వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 07,తరంగాలు:** ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎంపీటీసీ ఎన్నికల మండల ప్రభరి,బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్ అన్నారు. ఆదివారంవర్ధన్నపేట నియోజకవర్గం లోని ఇల్లంద గ్రామంలో రెండు ఎంపీటీసీ స్థానాలకు, కట్ర్యాల, కడారి గూడెం,రామోజీ కుమ్మరిగూడెం గ్రామాల ఎంపీటీసీ స్థానం, చెన్నారం, కాషా గూడెం గ్రామాల ఎంపీటీసీల ఎన్నికల సన్నాహ సమావేశంలో ఎంపీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి అధ్యక్షతన ఎన్నికల సన్నాహక సమావేశాలు నిర్వహించగా, ఇల్లందలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, ఎంపీటీసీ ఎన్నికల మండల ప్రభరి, బిజెపి సీనియర్ నాయకులు జలగం రంజిత్ హాజరైనారు. ఈ సందర్బంగా కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీ వైపు ప్రజలు చూస్తున్నారని దేశం కోసం, ధర్మం కోసం నిలబడే పార్టీ భారతీయ జనతా పార్టీ అని, బూత్ స్థాయి నుండి ప్రతీ కార్యకర్త గడపగడపకు వెళ్లి భారత ప్రధాని నరేంద్ర మోడీ సుపరిపాలనను వివరించాలన్నారు. కార్యకర్తలే పార్టీకి అండదండ ముఖ్యంగా ధైర్యం మీరు లేనిదే మేము లేమని అన్నారు. టిఆర్ఎస్ పాలన చూసి ప్రజలు విసుగెత్తిపోయారు. కాంగ్రెస్ గురించి చెప్పనవసరం లేదు అందుకే ప్రజల చూపు బిజెపి వైపు ఉందని, పార్టీ కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేయాలన్నారు. ఇప్పటికీ ఇప్పుడు ఎన్నికలు పెట్టిన విజయం బిజెపిదే అని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి విజయం సాధించి తీరుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో వర్ధన్నపేట మండల అధ్యక్షురాలు కొండేటి అనిత,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా కార్యదర్శి జడ సతీష్, జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్,ఎంపీటీసీ ఎన్నికల మండల కో కన్వీనర్ మైస రాము, మండల ప్రధాన కార్యదర్శి సిందం శ్రీనివాస్, ప్రభారీలు పెద్దూరి రాజకుమార్, బోయినపల్లి దేవేందర్ రావు అయిత రవి,జిల్లా మాజీ ఉపాధ్యక్షులు, ఇల్లంద ఒకటవ ఎంపీటీసీ కన్వీనర్ నాంపల్లి యాకయ్య, రెండవ ఎంపీటీసీ స్థానానికి కన్వీనర్ చీపురు వెంకటస్వామి, కట్ర్యాల ఎంపిటిసి స్థానిక కన్వీనర్ సంపత్ రెడ్డి, ఇల్లంద శక్తి కేంద్రం ఇన్చార్జి సట్ల అనిల్, కట్ర్యాల శక్తి కేంద్రం ఇంచార్జి నాంపల్లి కుమార్ రాజా, చెన్నారం స్థానిక ఎంపిటిసి ఎన్నికల కన్వీనర్ నాంపల్లి యాకస్వామి, బూత్ అధ్యక్షులు, గ్రామంలోని సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో పారదర్శకత ఉండాలి



**కేసముద్రం, ప్రతినిధి,సెప్టెంబర్.07, తరంగాలు:**కేసముద్రం మండలంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కల్వల సెంటర్ యందు పంపిణీ చేస్తున్న, యూరియా సెంటర్ ను, జిల్లా వ్యవసాయ అధికారి ఎం విజయనిర్మల తనిఖీ చేయడం జరిగింది. కల్వల సెంటర్లో ఉన్నటువంటి, యూరియా నిలువలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్కులు, అక్విటెన్స్, పరిశీలించడం జరిగింది. మాట్లాడుతూ, సొసైటీ పరిధిలో, ఆయా సెంటర్ల వారీగా, వారికివచ్చినటువంటి యూరియా నిలువలను, పట్టాదారు మరియు ఆధార్ కార్డు ఆధారంగా, ఏ రోజు కా రోజు రైతులకు పంపిణీ చేయాలని సూచించారు,ఆ సెంటర్లో, అలాట్మెంట్ అయినా యూరియాను, ఆ యొక్క రెవిన్యూ గ్రామ రైతు సోదరులు, వచ్చిన రోజే వారి యొక్క ఆధార్ కార్డు, భూమి పట్టాదార్ పాస్ బుక్ జిరాక్స్ తీసుకువెళ్లి యూరియా పొందాలని తెలిపారు, 24 గంటల లోపు యూరియాను తీసుకోని రైతుల యొక్క యూరియా బస్తాలను, తదుపరి సీరియల్ నెంబర్ వారీగా,ఉన్న రైతులకు పంపిణీ చేస్తామని తెలియజేశారు. ప్రస్తుతము రైతులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా రైతు భరోసా పోర్టల్ నుంచి డౌన్లోడ్ చేసినటువంటి రైతుల జాబితాను రెవెన్యూ గ్రామాల వారిగా సొసైటీ సెంటర్ల వారిగా, రెవిన్యూ గ్రామంలో పట్టాదార్ పాస్ బుక్ మొదటి సీరియల్ నెంబర్ నుండి చివరి సీరియల్ నెంబర్ వరకు రైతులకు పంపిణీ చేయడం జరుగుతుంది. విడతలవారీగా కేసముద్రం మండలానికి యూరియా వస్తుంది కావున రైతులెవరు అదేనపడద్దని సూచించారు. యూరియా పంపిణీకి రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి ఎరువుల సెంటర్కు టీమ్లను ఏర్పాటు చేసి టీమ్ లను ఏర్పాటు చేసి రైతులకు యూరియాపంపిణీచేస్తామనితెలియజేశారు. ఈకార్యక్రమంలో, సహాయ వ్యవసాయ సంచారకులు, మహబూబాబాద్ డివిజన్ అజ్మీర శ్రీనివాసరావు , స్టేషన్ హౌస్ ఆఫీసర్ మురళీధర్ రాజ్, మండల వ్యవసాయ అధికారి కేసముద్రం బి. వెంకన్న , వ్యవసాయ విస్తరణ అధికారులు, పోలీస్ శాఖ సిబ్బంది, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి గోపా డివిజన్ అధ్యక్షుడు

# సమ్మి గౌడ్ పరామర్శ

**కల్లుగీత కార్మిక కుటుంబాలకు సమ్మి గౌడ్ సేవలు అభినందనీయం సీనియర్ నాయకులు కొమరయ్య గౌడ్ - గంధసిరి శ్రీనివాస్ గౌడ్**

**కోతి పద్మ కుటుంబానికి 100 బియ్యం రూ.3000 అందజేత**



**కేసముద్రం,మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.07, తరంగాలు:**కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికులు కోతి అరుణ్,సందీప్ మాతృమూర్తి కోతి పద్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి పద్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్.అనంతరం వారి కుటుంబానికి1క్వి బియ్యంరూ 3,000 ఆర్థిక సహాయం గా అందజేసి వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు.ఈ సందర్భంగా సీనియర్ నాయకులు కోతి కొమరయ్య గౌడ్ మాట్లాడుతూ...మా ఇంటి కన్నె గ్రామంలోనే కాకుండా ఏ గ్రామం లోనైనా సరే గౌడ కుటుంబాలు ఆపదలో ఉంటే విషయం తెలిసిన వెంటనే సమ్మయ్య గౌడ్ సహాయం అందించడం, ప్రతి కుటుంబం లో ఒక సభ్యుడిగా ఉంటూ వారికి చేదోడు వాదోడుగా ఉంటున్న సమ్మయ్య గౌడ్ మంచితనాన్ని, ఔన్నత్యాన్ని అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట వరదెల్లి వెంకటేశ్వర్లు,పెదగాని వెంకటేశ్వర్లు,గంధసిరి వెంకటేశ్వర్లు,కోతి వెంకటరమణ,బుర్ర




కుమార స్వామి, గంధసిరి శ్రీనివాస్, అంబాల మురళి,వర్ధెల్లి సంపత్,మునికుంట్ల కన్నయ్య,బుర్ర ప్రభాకర్, బుర్ర శీను,కదిర సమ్మయ్య ,కదిర రాజు,వర్దెల్లి రాజు,కారుపోతుల శ్రీను,బుర్ర అశోక్, బండారు నరసయ్య, బండారు యుగంధర్, గంధసిరి మల్లేష్,కోతి బాల జగన్ గౌడ్, గిరగాని శ్యామ్,కారు పోతుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రయివేట్ టీచర్స్‌కు సన్మానం


**హాజరైన డిసిసి ప్రెసిడెంట్ భరత్ చందర్ రెడ్డి,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు, జిల్లా పార్టీ నాయకులు**





**మహబూబాబాద్, ప్రతినిధి ,సెప్టెంబర్,07,తరంగాలు:**ఉపాధ్యాయ వృత్తి కరిగే క్రొవ్వత్తి లాంటిదని, క్రొవ్వత్తి కరుగుతూ వెలుగు నిచ్చుచూ తను కరిగి పోయినట్లు ఉపాధ్యాయ వృత్తి అదే కోవకు చెందిందని మహబూబాబాద్ జిల్లా ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గండుమురళి అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రం లో ప్రయివేట్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోని 400 మందికి శాలువా, మెమంటో, ప్రశంస పత్రం తో సన్మానించారు. ఈ సందర్భంగా గండు మురళి కార్యక్రమం కు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.. కార్యక్రమం లో ముఖ్య అతిధిగా డీసీసీ ప్రెసిడెంట్ జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య మాట్లాడుతూ నమ్మిన వృత్తిలో కులం, మతం, లింగం, డబ్బు బేధం లేకుండా నిరంతరం విద్యా శ్రేయస్సు కోసం పాటుపడతారని ఉపాధ్యాయులని కొనియాడారు.ఉపాధ్యాయులకు 12 నెలలు జీతం ఇవ్వాలని ప్రయివేట్ యాజమాన్యాన్ని కోరారు. కార్యక్రమం లో డీసీసీ ప్రెసిడెంట్ జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య,జిసిడిఓ విజయ కుమారి బిసి సాధన సమితి సెక్రటరీ శాంతన్ రామరాజు, రోటరీ క్లబ్ సత్యం, డా. వీరన్న,ప్రయివేట్ స్కూల్ యాజమాన్యం ట్రస్మా ప్రధాన కార్యదర్శి చిర్ర యాకాంతం, ట్రస్మా మండల్ అధ్యక్షులు మల్లారెడ్డి, జాయింట్ సెక్రటరీ కృష్ణ [illegible] రెడ్డి,సురేష్,మంజుల,జిల్లా అధ్యక్షులు గండు మురళి, ప్రధాన కార్యదర్శి చేపూరి రవి, గౌరవ అధ్యక్షులు కూటికంటి మధు,ఉపాధ్యక్షులు సుధాకర్,కోశాధికారి రాంబాబు,సోషల్ మీడియా కన్వీనర్ శరత్, సంయుక్త కార్యదర్శి లక్ష్మణ్, మధు సూదన్,డోలి సుధాకర్, గట్టు అశోక్ కుమార్,ఉపాధ్యాయులు సొల్లేటి వెంకన్న, ప్రవీణ్,ప్రభాకర్, యాకయ్య, మహిళా ఉపాధ్యాయిని లు శ్రీజ, హిమ బిందు, అరుణ,రజిత లు పాల్గొన్నారు.

## చిన్నారి రక్షితకు చిలువేరు సమ్మిగౌడ్ ఆశీర్వాదం



**కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.07, తరంగాలు:**కేసముద్రం మండలం అమీనాపురం గ్రామానికి చెందిన ఇనుముల సుజాత-కర్ణాకర్ (ఫోటోగ్రాఫర్) దంపతుల కుమార్తె రక్షిత నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుక రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరగగా ఈ వేడుకలో పాల్గొని చిన్నారి రక్షిత కి నూతన పట్టు వస్త్రాలు బహుకరించి,చిన్నారి తల్లిదండ్రులకు నూతన వస్త్రాలు అందజేసి చిన్నారి ని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సంతోషంతో చల్లగా ఉండాలని ఆ దేవుడి ఆశీస్సులు వారికి మెండుగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ రక్షితని ఆశీర్వదించారు. సమ్మిగౌడ్ ఫౌండేషన్ అధినేత కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,ఈ కార్యక్రమంలో సత్యనారాయణ,రవి, కృష్ణ మలిశెట్టి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీని పరిశీలించిన అధికారులు



**మహబూబాబాద్, ప్రతినిధి, సెప్టెంబర్. 07,తరంగాలు :**మహబూబాబాద్ జిల్లాలో వేగంగా పారదర్శకంగా కొనసాగుతున్న యూరియా అమ్మకాలు ఆదివారం సెలవు దినం అయినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా జిల్లా యంత్రాంగం వ్యవసాయ పోలీస్ సంబంధిత అన్ని విభాగాల సిబ్బంది సమన్వయంతో పక్కా ప్రణాళికతో యూరియా సరఫరాచేయడంజరుగుతుంది.శనిగపురం, ఎర్రబెల్లి గూడెం, మహబూబాబాద్ కేంద్రాలలో స్వయంగా జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీనివాసరావు, ప్రత్యేక అధికారి మరియన్న, సంబంధిత సిబ్బంది,మరిపెడ, నరసింహుల పేట కేంద్రాలలో రెవిన్యూ డివిజనల్ అధికారి గణేష్, ప్రత్యేక అధికారి డా. కిరణ్ కుమార్, జయచంద్ర, వ్యవసాయ రెవెన్యూ సంబంధిత సిబ్బంది,పెద్ద వంగర, డోర్నకల్ కేంద్రాలలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, గూడూరు మండల కేంద్రం లో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, గార్ల మండల ప్రాథమిక సహకార సొసైటీలో ప్రత్యేక అధికారి హరిప్రసాద్, తాహసిల్దార్ శారద,బయ్యారం మండలంలో ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తాహసిల్దార్ నాగరాజు,ఇనుగుర్తి మండల కేంద్రంలో ప్రత్యేక అధికారిని కృష్ణవేణి, సంబంధిత సిబ్బంది తో కలిసి యూరియా పంపిణీ (అమ్మకాలను) స్వయంగా పర్యవేక్షిస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్,ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ సహకార ఆగ్రోస్ ప్రైవేట్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అమ్మకాలను క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా వేగంగా పారదర్శకంగా అమ్మకాలను కొనసాగించుటకు ప్రత్యేక అధికారులను నియమించి అన్ని విభాగాల సిబ్బందితో ముందుకు సాగుతున్నామని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల ఆదివారం అన్నారు.ౖతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని జిల్లా యంత్రాంగం ప్రతి ఒక్కరికి ఏరియా అందించడం కోసం ప్రత్యేక ప్రణాళిక,కార్యచరణ ద్వారా ముందుకు సాగుతున్నామన్నారు.అందులో భాగంగానే ఈరోజు ఉదయమే ప్రత్యేక అధికారులు తహసిల్దారులు వ్యవసాయ శాఖ అధికారులు ఎంపీడీవోలు అన్ని విభాగాల సిబ్బంది వారికి కేటాయించిన కేంద్రాల వద్ద విధులలో ఉండి అమ్మకాలను సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రస్తుతం కేంద్రాల లో ఉన్న స్టాక్ వివరాలు ప్రతి ఒక రైతుకు సమాచారం అందిస్తూ ఎప్పటికప్పుడు వారికి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.